క్లుప్తంగా

పోచారం కాలువలో పొదలను తొలగించాలి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : పోచారం కాలువలో పొదలను తొలగించాలని రైతులు కోరుతున్నారు. లింగారెడ్డిపేట శివారులో ఉన్న కాలువలో పొదలు పెరగడంతో నీటి సరఫరా సరిగా లేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. పొదలను తొలగించి నీటి సరఫరా సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలను తీసుకోవాలని కోరుతున్నారు.

ఓఆర్‌ఎస్ ప్యాకెట్ల పంపిణీ



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని చిట్యాల, సంతాయిపేట గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గురువారం కొండ రమేశ్ ఆధ్వర్యంలో హనుమాన్ స్వాములు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు పాతరాజం, పాత భాస్కర్, మాసుల మహేష్, నీలంరెడ్డి, పాతరాజు, మ్యాడం బాలయ్య, మహేందర్‌రెడ్డి, సుభాష్, ప్రవీణ్, జీవన్, శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం



ఎల్లారెడ్డి : ఓటు వజ్రాయుధం లాంటిదని ఆర్డీవో మన్నె ప్రభాకర్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో యువతకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు వచ్చిన యువత తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజారిటీ లక్ష్యంగా కృషిచేయాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : రాబోయే ఎంపీ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు భారీ మెజార్టీతో గెలిపించేందుకు అందరు కృషిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. తాడ్వాయి మండలంలోని కరడ్‌పల్లి, కన్‌కల్, దేమికలాన్ గ్రామాలలో గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కరడ్‌పల్లి అధ్యక్షుడిగా రాజప్ప, కన్‌కల్ అధ్యక్షుడిగా భూపతిరెడ్డి,, దేమికలాన్ అధ్యక్షుడిగా పుట్టరమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీలను కూడా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, నాయకులు షౌకత్‌అలీ,జంగంరాజు, వెంకట్‌రాంరెడ్డి, శ్యాంరావు,అఖిల్‌రావు,మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, కిష్టారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల రక్తదానం



కామారెడ్డి అర్బన్ : ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, కామారెడ్డి రక్తదాతల సమూహం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సరంపల్లి వద్ద గల తెలంగాణ గురుకుల గిరిజన డిగ్రీ కళాశాలల్లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల సహకారంతో 27 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. సమన్వయకర్త బాలు,రక్తదాతల సమూహం అధ్యక్షుడు వేదప్రకాష్ లు రక్తదానానికి సహకారం అందజేసిన ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి రామలక్ష్మిలను అభినందించారు.

తండాలకు భగీరథ జలాలు

నిజాంసాగర్(జుక్కల్) : మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామ పంచాయతీతో పాటు గిరిజన తండాలకు శుద్ధ జలాలను అందిస్తున్నామని ఈఈ రమేశ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ సింగూరు వాటర్ గిడ్ ద్వారా శుద్ధ జలాలను సరఫరా చేసే పైపులైన్ మరమ్మత్తుల కారణంగా మూడు రోజులు పాటు నీటి సరఫరా నిలిచిపోగా పెద్దకొడప్‌గల్, నిజాంసాగర్ మండలాల్లోని గిరిజన తండాల్లో నీటి కష్టాలు ఎదుర్కొన్నారన్నారు. ప్రస్తుతం పైపులైన్ మరమ్మత్తులు పూర్తవడంతో యథావిధిగా శుద్ధ జలాలు అందిస్తున్నామని చెప్పారు.

భారంగా రైతువేదికల నిర్వహణ

- నెలల తరబడి నిలిచిన నిధులు
- నిధులొస్తేనే సమస్యకు పరిష్కారం



రాజంపేటలోని రైతు వేదిక

రాజంపేట : రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చేందుకు క్లస్టర్‌కు ఒకటి చొప్పున నిర్మించిన రైతు వేదికల నిర్వహణ ప్రశ్నార్థకమైంది. వీటి నిర్వహణకు నిధులు సకాలంలో రాకపోవడంతో నిర్వహణ మసకబారుతోంది. సమావేశాలకు ఉన్నతస్థాయి అధికారులు వస్తే మాత్రం రైతువేదికను శుభ్రం చేసేందుకు ప్రైవేట్ కార్మికులకు, టీ, టిఫిన్, తాగునీరు, విద్యుత్ బిల్లులకు సంబంధించిన డబ్బులు ఏఈవోలే భరిస్తున్నారు. ఏఈవోలు పట్టించుకోని చోట రైతువేదికలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. కాగా, ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక రైతువేదిక ఎంపిక చేసి ఆన్‌లైన్ ద్వారా వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలతో అన్నదాతలకు సూచనలిస్తోంది.

మండలంలో..

రాజంపేట మండలంలో రాజంపేట, తలమడ్ల, ఆర్గొండ, కొండాపూర్ క్లస్టర్ల పరిధిలో 4 రైతు వేదికలు ఉన్నాయి. 2021లో రూ. 22 లక్షలతో ఒక్కో రైతువేదిక నిర్మించారు. ఇందులో విద్యుత్ బిల్లుకు రూ. వెయ్యి, పారిశుధ్య నిర్వహణకు రూ. 3 వేలు, రైతుల శిక్షణకు రూ. 2,500, తాగునీటికి రూ.500, మరమ్మతులు, స్టేషనరీ, జిరాక్సులు, ఇతర ఖర్చులకు రూ. 2 వేలు కేటాయించారు. ఈ మేరకు 2022 ఆగస్టు వరకే నిధులు విడుదల చేసింది. గతేడాది నుంచి నిధులు నిలిపివేయడంతో వాటి నిర్వహణ భారమైంది. దీంతో గదులను శుభ్రం చేయించడం, విద్యుత్ బిల్లులు చెల్లించడం ఇబ్బందికరంగా మారిందని పలువురు ఏఈవోలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయాలని కోరుతున్నారు.

ఆర్ట్స్ కళాశాలలో వర్క్‌షాప్

కామారెడ్డి అర్బన్ : నిత్యం గృహాల్లో ఉపయోగించే డిటర్జెంట్ పౌడర్, లిక్విడ్ సోప్, ఫ్లోర్ క్లీనర్స్, ఫినాయిల్, హెర్బల్ పౌడర్, నొప్పి నివారణ మందులను తయారు చేసుకోవడం ద్వారా విద్యార్థులు స్వయం ఉపాధి పొందవచ్చని రిసోర్స్ పర్సన్ ఎం జయంతి అన్నారు. కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ఆధ్వర్యంలో ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. రిసోర్స్‌పర్సన్‌గా హాజరైన జయంతి విద్యార్థులు బహుముఖ నైపుణ్యాలు కలిగి ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ కెమిస్ట్రీ విద్యార్థులకు రసాయనాలపై అవగాహన ఉన్నందున గృహాల్లో నిత్యం ఉపయోగించే వివిధ ఉత్పత్తులను తయారు చేసి స్థానికంగా మార్కెటింగ్ చేయడం ద్వారా డబ్బు సంపాదించవచ్చన్నారు. కళాశాల తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. వర్క్‌షాప్‌లో వైస్ ప్రిన్సిపాల్ కే.కిష్టయ్య, కెమిస్ట్రీ అధ్యాపకులు శారద, సమన్వయకర్తలు చంద్రకాంత్, శంకరయ్య, శ్రీనివాస్, శ్రీలత, జువేరియా, రామస్వామి, శ్రీనివాస్‌రావు, రాజేందర్, స్వాతి, సుచరణ్, మానస, మర్కల్ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు మీన, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులు తయారు చేసిన గృహ వినియోగ ఉత్పత్తులతో అధ్యాపకులు

మానసిక రుగ్మతలకు చికిత్స అవసరం

రామారెడ్డి(ఎల్లారెడ్డి) : అతికోపం, నిరాశ నిస్పృహ, ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలను అధికమించడం కోసం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య సలహాలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా ప్రభుత్వ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ రమణ పిలుపునిచ్చారు.బుధవారం రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మానసిక వ్యాధిగ్రస్తులకు చికిత్స, అవగాహన కల్పించారు. మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రమణ మాట్లాడుతూ మానసిక సమస్యలున్న వ్యాధిగ్రస్తులు చికిత్స తీసుకోవాలని, వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మతిమరుపు, నిద్రలేమి, అతినిద్ర, ఫిట్స్, అతికోపం, ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలు అధిగమించాల్సిన తీరు, ఆల్కహాల్ సంబంధిత వాటిని మాన్పించుటకు వైద్య సలహాలు తీసుకోవాలన్నారు. ఒంటరితనం, భ్రమల్లో గడపకుండా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లు ఊహించుకోవడం లాంటి మానసిక అనారోగ్యంతో ఉన్నవారికి చికిత్స అందిస్తామని డాక్టర్ రమణ తెలిపారు. జిల్లా మానసిక ఆరోగ్య సామాజిక కార్యకర్త డాక్టర్ రాహుల్ కుమార్ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అవసరమయ్యే వ్యాధిగ్రస్తులకు చికిత్సతో పాటు కౌన్సెలింగ్ ఉంటుందని, వ్యాధిగ్రస్తు లు మొహమాటం లేకుండా వారికి మానసిక సమస్యలు తలెత్తితే నేరుగా వైద్యులను సంప్రదించాలన్నారు. ఉచిత టోల్ ఫ్రీ నంబర్ 14416 ని సంప్రదించి మానసిన వైద్య సలహాలు తీసుకోవాలన్నా రు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సురేష్, హెల్త్ ఎడ్యుకేటర్ భీమ్, సూపర్ వైజర్ జానకి, ఫార్మసిస్ట్ రాజు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



రోగులకు చికిత్స చేస్తున్న డాక్టర్ రమణ

సమాచారం..

31న బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం

ఎల్లారెడ్డి : బీఆర్‌ఎస్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం ఈనెల 31న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ నాయకులు గురువారం తెలిపారు. నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు రావాలని కోరారు.

1న ఇసుక వేలం

మద్నూర్(జుక్కల్) : వచ్చేనెల ఏప్రిల్ 1వ తేదీన డోంగ్లీ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో ఇసుక వేలం పాట నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ మంజీర వాగు నుంచి అక్రమంగా బోలేరో, రెండు ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తుండగా పట్టుకుని సీజ్ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ ఇసుకను ఏప్రిల్ ఒకటో తేదీన బహిరంగ వేలం వేస్తామని, ఉదయం 11 గంటలకు తహసీల్దార్ కార్యలయానికి రావాలని తహసీల్దార్ సూచించారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక



రాజనర్సు (అధ్యక్షుడు)



మహబూబ్(కార్యదర్శి)

కామారెడ్డి టౌన్ : సీఐటీయూ అనుబంధం కలిగిన కామారెడ్డి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకుని ప్రకటించారు. అధ్యక్షుడిగా కందారపు రాజనర్సు, ప్రధాన కార్యదర్శిగా ఎండీ మహబూబ్ అలీ, ఉపాధ్యక్షుడిగా పోతారం ప్రభాకర్, దీపక్, దీవెన, సహాయ కార్యదర్శిగా మామిండ్ల వేణు, భూలక్ష్మి, జనార్ధన్, వీరయ్య, కోశాధికారిగా విజయ్, ప్రచార కార్యదర్శిగా టి రాజు కార్యవర్గ సభ్యులుగా భూదేవి, శివరాజ, భూదేవి, లక్ష్మి, లక్ష్మణ్, ఆర్ రాములు, అన్నపల్లి శ్రీను, భరత్, రాజవ్వ, రాజమణిలను ఎన్నుకున్నారు.

మోదీ పాలనకు ప్రజలు బ్రహ్మరథం



నిజాంసాగర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీ బీబీ పాటిల్, బీజేపీ నాయకులు

నిజాంసాగర్(జుక్కల్): పీఎం నరేంద్ర మోదీ పాలనకు దేశ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం ఖాయమని జహీరాబాద్ ఎంపీ, బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు. గురువారం నిజాంసాగర్ మండల కేంద్రం నుంచి మద్నూర్ వరకు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ బీబీ పాటిల్‌కు బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు దక్కకుండా కమలం పువ్వు వికసిస్తుందన్నారు. రూర్బన్ పథకం కింద వేల కోట్లు తీసుకొచ్చి జుక్కల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చామన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార నాయకులు రాములుసేట్, మేకల నరేశ్, రౌతు రాజు, కమ్మరి. రాజు తదితరులు ఉన్నారు.

గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా

మద్నూర్(జుక్కల్) : మరోసారి ఎంపీగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని జహీరాబాద్ ఎంపీ, బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బీబీపాటిల్ మాట్లాడుతూ మ ద్నూర్ నుంచి హైదరాబాద్ వరకు రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా మార్చానన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార, పార్టీ మండల అధ్యక్షుడు తుకారాం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెగా వైద్య శిబిరం



విద్యార్థులకు డిస్కౌంట్ కార్డులను అందజేస్తున్న వైద్యులు

కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాలలో గురువారం వన్ కార్డ్ బిజినెస్ సొల్యూషన్ ఆధ్వర్యంలో స్పర్శ స్కిన్ హాస్పిటల్, నిమ్స్ డెంటల్, అఖిల హాస్పిటల్ సహకారంతో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 300 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. పలు ఆస్పత్రుల్లో ఓపీ, మెడికల్, ల్యాబ్‌లో వైద్య సేవలకు సంబంధించిన డిస్కౌంట్ కార్డులను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో సాందీపని విద్యాసంస్థల డైరెక్టర్ హరిస్మరణ్ రెడ్డి, అకడమిక్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్, వైద్యులు సందీప్ కుమార్, పుట్ట మల్లికార్జున్, పుట్ట భవాని, అభిషేక్ రెడ్డి, ప్రతినిధులు రవి, కిషోర్, రమ్య, శ్రావణి, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

'సిరిగాద శంకర్ సేవలు అభినందనీయం'



కామారెడ్డి అర్బన్ : విశ్రాంత ఉపాధ్యాయుడు, కవి,రచయిత సిరిగాద శంకర్ పోటీ పరీక్షలకు ఉపయోగపడే విలువైన పుస్తకాలను బహూకరించడం అభినందనీయమని కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ కే.విజయ్‌కుమార్ అన్నారు. సిరిగాద శంకర్ రాసిన 'తొలి' పుస్తకాన్ని గురువారం ప్రిన్సిపాల్ ఆవిష్కరించి అనంతరం శంకర్‌ను సన్మానించి ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే.కిష్టయ్య, తెలుగుశాఖ అధ్యక్షులు వి శంకరయ్య, అధ్యాపకులు టి వెంకటేశ్వర్లు, ఎం.రామస్వామి, శ్రీనివాస్‌రావు, వి.శ్రీవేణి,కే.రవి తదితరులున్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని జయశంకర్ కాలనీలో శ్రీ గౌరీ సమేత ఓంకారేశ్వర స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం ఆలయంలో శివపార్వతుల కల్యాణాన్ని వైభవోపేతంగా జరిపారు. రెండు రోజులుగా ఆలయంలో వేద పండితుల సమక్షంలో పూజలు, హోమ, యజ్ఞ కార్యక్రమాలు చేపట్టారు. పూజ కార్యక్రమంలో మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ పాల్గొన్నారు. అన్నదానం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు అవినాష్, వేద పండితుడు సిద్దగిరి సదాశివ మహంత్ శివచార్య, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కపిల ప్రభాకర్, వీరన్న పటేల్, ఆంజనేయులు, శివరాములు, పటేల్ రాజు తదితరులున్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మద్నూర్(జుక్కల్) : ప్రభుత్వం పొద్దుతిరుగుడు గింజల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రేణుక చౌహాన్ పేర్కొన్నారు. డోంగ్లీ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో గురువారం తహసీల్దార్ పొద్దు తిరుగుడు గింజల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఏఈవో నాందేవ్, గజానంద్, సహకార సంఘం కార్యదర్శి గంగాధర్, సిబ్బంది వీరేష్, ఈరవంత్, రైతులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట్ బీజేపీ మండల అధ్యక్షుడిగా సత్యబోయిన శ్రీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జహీరాబాద్ పార్లమెంట్, అసెంబ్లీ కోఆర్డినేటర్ మహరాజుల మురళి, జిల్లా కార్యదర్శి రవీందర్‌రావులు గురువారం తెలిపారు. నాగిరెడ్డిపేటలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో మండల బీజేపీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఉపాధ్యక్షులుగా శెట్టిగారి అంజయ్య, ఈశ్వర్‌గౌడ్, శేఖర్,సంతోష్‌గౌడ్, రాజు, రమేష్, ప్రధాన కార్యదర్శులుగా మడుపు శ్రీనివాస్, మేకల కిషన్, కార్యదర్శులుగా నార్ల మల్లేష్, రాజు, రామానుజన్, సాయిలు, గోపాల్‌లతో పాటు యువమోర్చా అధ్యక్షుడిగా కర్రోల్ల రాజాగౌడ్‌ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.



కార్యవర్గాన్ని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

కాంగ్రెస్ గెలుపుకోసం కృషిచేస్తాం

రాజంపేట : జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపు కోసం ఉమ్మడి మండలంలో కలిసికట్టుగా పనిచేసి గెలిపించుకుంటామని ఆ పార్టీ అధ్యక్షుడు బెస్తచంద్రం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బెస్త సంఘ భవనంలో మాట్లాడారు. వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు గత ప్రభుత్వము ఏమి చేయలేదని కానీ తమ ప్రభుత్వం నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 10వేల చొప్పున ఇస్తామని సీఎం హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు జూకంటి సుధాకర్ రెడ్డి, నాయకులు బాలకిషన్, గంగాధర్ గౌడ్, ఇమ్రాన్, అంద్యాల సురేష్,సిద్దరాములు, భీమయ్య, షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

పాఠశాలల తనిఖీ



భిక్కనూరు : మండలంలోని కాచాపూర్ గ్రామంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఎంఈవో ఎల్లయ్య గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆహ్వానం

మాచారెడ్డి : మండలంలోని కాకుల గుట్ట తండాలో ఇటీవల నిర్మించిన జెగదాంబ, సేవాలాల్ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను గురువారం తండా వాసులు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్దన్, ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు, జెడ్పీటీసీ మినుకూరి రాంరెడ్డిలకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఏప్రిల్ 2, 3, 4వ తేదీల్లో జరిగే జగదాంబ, సేవాలాల్ విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించనున్నట్లు గజ్యా నాయక్ తండా మాజీ సర్పంచ్ హంజీ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో తండా వాసులు ఫకీరానాయక్, భాస్కర్ నాయక్, శ్రీరామ్ నాయక్, రాజు నాయక్, ప్రకాష్ నాయక్, రఘు నాయక్ ఉన్నారు.



మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ ప్రతినిధులు

ఆర్ట్స్ కళాశాలలో చలివేంద్రం ప్రారంభం



కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గురువారం చలివేంద్రాన్ని ప్రిన్సిపాల్ కే.విజయ్‌కుమార్ ప్రారంభించారు. చలివేంద్రానికి కుండలు, స్టాండ్లు అందజేసిన భౌతికశాస్త్ర అధ్యాపకులు కే.శ్రీనివాస్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే కిష్టయ్య, వివిధ సమన్వయకర్తలు వి.శంకర్, ఎం చంద్రకాంత్, లెఫ్టినెంట్ రామస్వామి తదితరులున్నారు.

వాహనాల తనిఖీ

భిక్కనూరు : మండలంలోని జాతీయ రహదారిపై భిక్కనూరు ఎస్సై సాయికుమార్ గురువారం రాత్రి వాహనాలను తనిఖీ చేశారు. వాహనాల్లో ప్రయాణిస్తున్న వారికి సంబంధించిన బ్యాగులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిబంధనలను అతిక్రమించి ఎవరైన రూ. 50 వేల కంటే ఎక్కువ తరలిస్తే స్వాధీనం చేసుకుంటామన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

బీబీపేట : మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రమాదాలు చోటు చేసుకుంటాయని ఎస్సై ప్రభాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనదారులకు సూచనలు అందించారు. సరైన ధృవపత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. సిబ్బంది సాయిబాబ, శ్రీకాంత్, ప్రవీణ్ ఉన్నారు.

సిద్దరామేశ్వరాలయం హుండీ లెక్కింపు

భిక్కనూరు : దక్షిణ కాశీగా పేరొందిన భిక్కనూరు సిద్దరామేశ్వరాలయం హుండీని గురువారం లెక్కించారు. గడిచిన 50 రోజుల్లో స్వామి హుండీ ద్వారా రూ. 1,71,639 వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఏసీ సుప్రియ, ఈవో శ్రీధర్, ఉత్సవ కమిటీ ప్రతినిధి తాటిపాముల లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో హుండీ లెక్కిస్తున్న సిబ్బంది